## సిఎంకు స్పెయిన్ రాయబారి అభినందనలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం పట్ల స్పెయిన్ రాయబారి జువాన్ ఆంటోనియో మార్చ్ పుజోల్ సిఎంరేవంత్ రెడ్డిని అభినందించారు. హైదరాబాద్‌లోని సచివాలయంలో గురువారం ఆయన ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. స్పెయిన్‌ను సందర్శించాలని సిఎంను ఆహ్వానించారు.

## 23న జాబ్ మేళా

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఉద్యోగవకాశాలను కల్పించేందుకు ఈ నెల 23న ఉస్మానియా ఎంప్లాయిమెంట్ బ్యూరోలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు యూనివర్సిటీ ఎంప్లాయి మెంట్ ఇంఫార్మేషన్, గైడెన్స్ బ్యూరో డిప్యూటీ చీఫ్ అధికారి టి.రాము తెలిపారు. హైదరాబాద్ మిత్ర ఏజెన్సీస్ సహకారంతో నిర్వహించే ఈ జాబ్ మేళాకు ఉదయం 11 గంటల వరకు హాజరు కావాలనీ, మరిన్ని వివరాలకు సంప్రదించాల్సిన 7799884909 నెంబర్‌లో సంప్రదించాలని ఆయన సూచించారు.

# దేశానికి ఆదర్శం "స్కిల్ యూనివర్సిటీ"

- రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.100 కోట్లు కేటాయింపు
- నిధుల లోటు లేకుండా కార్పస్ ఫండ్ ఏర్పాటు
- పారిశ్రామికవేత్తలదే కీలక భాగస్వామ్యం : సిఎం రేవంత్
- తెలంగాణ సిఎం విజన్ బాగుంది: ఆనంద్ మహీంద్రా

సమావేశంలో మాట్లాడుతున్న సిఎం రేవంత్ రెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

"ఇంజినీరింగ్ చదివి నైపుణ్యం లేక లక్షలాది మంది సంబంధంలేని వృత్తిలో అరకొర జీతాలతో పని చేస్తున్నారు. చిన్న చిన్న ఉద్యోగాల కోసం సాంకేతిక పట్టభద్రులు తనవద్దకు వచ్చిన సందర్భాలనేకం. ఈ నేపథ్యంలో పరిశ్రమల అవసరాలకు సరిపడే నైపుణ్యం కలిగిన మానవ వనరులుగా యువతను తీర్చిదిద్దాలనే ఆలోచనలోంచి పుట్టిందే "తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ" ఇందుకోసం 150 ఎకరాల స్థలంతో పాటు రూ.100 కోట్లు కేటాయించాం. దీన్ని దేశానికి ఆదర్శంగా తీర్చి దిద్దే గొప్ప పనిలో పారిశ్రామికవేత్తలు భాగస్వామ్యం కండి" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. యూనివర్సిటీ బోర్డుతో పాటు రాష్ట్రంలోని వివిధ రంగాలకు చెందిన పారిశ్రామికవేత్తలు, కంపెనీల ప్రతినిధులతో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు, చైర్మన్ ఆనంద్ మహీంద్రాతో కలిసి హైదరాబాద్‌లోని సచివాలయంలో సమావేశమై భవిష్యత్ ప్రణాళికపై చర్చించారు. యువతకు నైపుణ్యాలు నేర్పించి ఉపాధి కల్పించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన యూనివర్సిటీకి నిధుల కొరత లేకుండా పూర్తి స్థాయి నిర్వహణకు కార్పస్ ఫండ్ ఏర్పాటు చేస్తున్నామని, తమ వంతు సహకారం అందించాలని కోరారు. యూనివర్సిటీ భవనాల నిర్మాణానికి ముందుకొచ్చే వారు, తమ కంపెనీల పేర్లను లేదా దాతల పేర్లను వీటికి పెట్టుకోవచ్చని పేర్కొన్నారు. అనుకున్నదే తడవుగా వీలైనంత వేగంగా తమ ఆలోచనలను ఆచరణలోకి తెచ్చామనీ, ఇకపై యూనివర్సిటీ బాధ్యతను బోర్డు చైర్మెన్ ఆనంద్ మహీంద్రాకు అప్పగిస్తున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి నిధుల ఇబ్బంది లేదనీ, రూ.మూడు లక్షల కోట్ల బడ్జెట్లో వెయ్యి కోట్లు వెచ్చించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. రాష్ట్రంలోని పారిశ్రామికవేత్తలు, వ్యాపార వాణిజ్యవేత్తలు తగిన భాగస్వామ్యం, బాధ్యతలను పంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. అందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు అందుబాటులో ఉండవనీ, వివిధ రంగాలతో పాటు, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు నేర్చుకుంటే ఉపాధికి ఢోకా ఉండదని ఈ సందర్భంగా సిఎం యువతకు సూచించారు. ఇక నుంచి తమ ప్రభుత్వం 200 ఎకరాల్లో నెలకొల్పుతున్న స్పోర్ట్స్ యూనివర్సిటీపై దృష్టి సారిస్తుందని చెప్పారు. 2028 ఒలింపిక్స్‌లో ఇండియాకు గోల్డ్‌మెడల్ తీసుకురావాలనే లక్ష్యంతో క్రీడాకారులకు శిక్షణను అందిస్తామని అన్నారు. ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి పెట్టుబడులకు గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందని చెప్పారు. ఇందులో భాగంగా కొత్తగా ఫ్యూచర్ సిటీని నెలకొల్పుతున్నామని, ఇప్పటికే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిటీ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయని చెప్పారు. చైర్మన్ ఆనంద్ మహీంద్రా మాట్లాడుతూ తెలంగాణ నుంచి నైపుణ్యం కలిగిన యువతను ప్రపంచానికి అందించాలన్న ముఖ్యమంత్రి ఆలోచన గొప్పదని, మంచి విజన్ ఉన్న సమర్థ నాయకుడంటూ కొనియాడారు. అందుకే చైర్మెన్‌గా ఉండాలని కోరగానే ఒప్పుకోవాల్సి వచ్చిందని అన్నారు. ప్రభుత్వాలు సబ్సిడీలు, ఆకర్షణీయ పథకాలకు ఎక్కువ ప్రాధాన్యమిస్తాయనీ, కానీ యువతను నిపుణులుగా తీర్చిదిద్దాలనే ఆలోచన తీరులోనే దార్శనికత ఉందని ప్రశంసించారు. రాష్ట్రంలో అతి పెద్ద యూఎస్ కాన్సులేట్ ఉందనీ, ఎక్కువ మంది ఇక్కడి నుంచే అమెరికాకు వెళ్తున్నారని గుర్తు చేశారు. అలాంటప్పుడు ప్రపంచానికి నైపుణ్యమున్న యువతను అందించే గమ్యస్థానంగా తెలంగాణ నిలబడుతుందనడంలో సందేహం లేదని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ కో చైర్మన్ శ్రీని రాజు, బోర్డు సభ్యులు పి.దేవయ్య, సుచిత్రా ఎల్లా, సతీష్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సిఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

### వచ్చే నెల నుంచే కోర్సులు ప్రారంభం

స్కిల్ యూనివర్సిటీలో ఈ ఏడాది నుంచే కోర్సులు ప్రారంభించాలని బోర్డు నిర్ణయించింది. దసరా పండుగ తర్వాత అక్టోబర్‌లో ప్రారంభించనున్నట్టు వెల్లడించింది. ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా (ఇఎస్‌సిఐ)లో తాత్కాలికంగా కాలేజీని ఏర్పాటు చేయనున్నారు. ముందుగా హెల్త్ కేర్, ఈ కామర్స్ అండ్ లాజిస్టిక్స్ కోర్సులను ప్రారంభించనుంది. వీటి నిర్వహణకు అపోలోతో పాటు ఎఐజి, లెన్స్ కార్ట్, ఫ్లిఫ్ కార్ట్, అమెజాన్, అల్కార్గో, ప్రొ కనెక్ట్, ఓ9 సొల్యూషన్స్ కంపెనీలు ముందుకొచ్చాయి. తొలి ఏడాది రెండు వేల మంది ఇందులో శిక్షణ పొందనున్నారు.

అడవి జంతువులు దాడి చేసి పంటలను నాశనం చేస్తున్నాయని తెలంగాణ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి టి.సాగర్ తెలిపారు. పంటలు దెబ్బతినడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని చెప్పారు. పంటలకు నష్టపరిహారం కోరుతూ ఈనెల 25న చలో ఢిల్లీ కార్యక్రమంలో భాగంగా ధర్నాను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఆ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రైతులకు పిలుపునిచ్చారు.

# నియోజకవర్గానికో ఇంటిగ్రేటేడ్ రెసిడెన్షియల్ స్కూల్

- ఆరు గ్యారెంటీల అమలుకు వెనకడుగు వేయబోం..
- నెలాఖరులో తెల్లరేషన్ కార్డులు, ఆరోగ్య శ్రీ స్మార్టు కార్డుల పంపిణీ
- వర్షాకాలంలోపే ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం : మంత్రులు
- నర్సంపేటలో వైద్య కళాశాల ప్రారంభోత్సవం

కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ప్రతి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను నెలకొల్పేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తోందని, ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలను పూర్తి స్థాయిలో అమలు చేయడంలో వెనుకడుగు వేయబోమని మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రాజనర్సింహ స్పష్టంచేశారు. రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను జీర్ణించుకోలేకే రాద్ధాంతం చేస్తూ.. గుడ్డ కాల్చి మీదేసే ప్రయత్నం తప్పా మరోటి లేదని బీఆర్ఎస్‌పై మండిపడ్డారు. గురువారం వరంగల్ జిల్లా నర్సంపేటలో ప్రభుత్వ వైద్య కళాశాల, జనరల్ ఆస్పత్రిని వైద్యారోగ్య శాఖ దామోదర రాజనర్సింహ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖతో కలిసి రెవిన్యూ, గృహ, పౌరసమాచార శాఖ, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో పొంగులేటి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రమాణాలతో కూడిన విద్యా వైద్యం అందించాలనే సంకల్పంతో తమ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల పథకంతో రూ.657 కోట్లతో పాఠశాలలను పునర్నివస్థీకరిస్తున్నట్టు చెప్పారు. 119 నియోజకవర్గాల్లో ఒక్కో రెసిడెన్షియల్ స్కూల్‌ను 20 ఎకరాల విస్తీర్ణంలో రూ.100 కోట్ల నుంచి రూ.110 కోట్లతో నిర్మించబోతున్నట్టు చెప్పారు. మిషన్ భగీరథపై ఇటీవల ప్రభుత్వం సర్వే చేయించగా ఇంకా 53 శాతం గ్రామాలకు నీరు సరఫరా కావడంలేదని తేటతెల్లమైయిందన్నారు. రుణమాఫీ పథకాన్ని అమలుచేసి తమ చిత్తశుద్ధి ఏంటో నిరూపించుకున్నామని, సాంకేతిక కారణాలతో మాఫీ కాని వారికీ త్వరలో పూర్తి స్థాయిలో చేస్తామని తెలిపారు. ఈ నెలాఖరుకి తెల్లరేషన్ కార్డు, ఆరోగ్య శ్రీ స్మార్టు కార్డులను పంపిణీ చేస్తామన్నారు. వర్షాకాలంలోపే నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభం చేయబోతున్నట్టు తెలిపారు. ఇటీవల వరదలతో ముంపునకు గురైన ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, సూర్యాపేట ప్రాంతాల్లో సిఎం రేవంత్ రెడ్డి, తాము పర్యటించి 48 గంటల్లోనే ఆదుకున్నామని తెలిపారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి అండగా ఉంటామని, భవిష్యత్‌లో నియోజకవర్గ అభివృద్ధికి సంపూర్ణంగా సహాయ సహకారాలు అందజేస్తామని హామీనిచ్చారు.

### కలలను సంపూర్ణంగా విస్మరించి, మోసం చేశారు: మంత్రి రాజనర్సింహా

ప్రత్యేక రాష్ట్రంలో తమ తలరాతలు మారుతాయని, తమ పిల్లల భవిష్యత్తు బాగుపడుతుందని ఆశించి పోరాడి సాధించుకున్న ప్రత్యేక రాష్ట్రంలో ప్రజల కలలను గత బిఆర్ఎస్ ప్రభుత్వం సంపూర్ణంగా విస్మరించి.. మోసం చేసిందని మంత్రి దామోదర రాజనర్సింహ విమర్శించారు. ఈ ఏడాది వైద్య కళాశాలలో కొత్తగా 400 సీట్లు పెంచిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందన్నారు. నర్సంపేటలో 50 ఎంబిబిఎస్ సీట్లతో తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. నర్సంపేట, ములుగుకు రూ.181 కోట్ల నిధులతో వైద్య కళాశాలతో పాటు 60 సీట్లతో నర్సింగ్, 30సీట్లతో పారా మెడికల్ కళాశాలను మంజూరు చేశామన్నారు. అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం పేద ప్రజలకు వైద్యం దూరం చేయాలనే దురుద్దేశంతో వరంగల్ నగరంలోని సెంట్రల్ జైల్ స్థానంలో ఆస్పత్రిని నిర్మించిందని విమర్శించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మహిళా సాధికారితకు పాటుపడుతోందన్నారు. అనంతరం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ రాంచంద్రు నాయక్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, కూడా చైర్మెన్ ఇనుగాల వెంకట్ రెడ్డి, కలెక్టర్ సత్య శారద, మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజనీ, డిఎంఇ వాణి, తదితర కార్పొరేషన్ చైర్మన్లు, పాల్గొన్నారు.

# హైటెక్స్‌లో 4 నుంచి డిజైన్ ఫెస్టివల్

ప్రజాశక్తి - హైదరాబాద్

నగరంలో అతిపెద్ద డిజైన్ ఫెస్టివల్, డిజైన్ డెమోక్రసీ 2024ను అక్టోబర్ 4 నుండి 6 వరకు నిర్వహించనున్నట్లు డిజైన్ డెమోక్రసీ వ్యవస్థాపకులు పల్లికా శ్రీవాస్తవ్ మీడియాతో తెలిపారు. హైటెక్స్‌లోని హాల్స్ 1, 3లో జరుగనుందన్నారు. ఆవిష్కరణలు, కళ, రూపకల్పన కలిసిపోయే వేదికను సృష్టించనున్నామన్నారు. ఈ వేడుకలో లైటింగ్, ఫర్నిచర్ నుండి ఆర్కిటెక్చరల్ ఫోటోగ్రఫీ, యాక్సెసరీస్ విభాగాలతో సహా బహుళ విభాగాలలో ఎగ్జిబిటర్‌లు తమ ఉత్పతులను ప్రదర్శించనున్నారన్నారు.

# నృత్య సంగీతాలు భారతీయ సంస్కృతి సంపద

- జస్టిస్ లక్ష్మీ నారాయణ అలిశెట్టి

ప్రజాశక్తి - కల్చరల్ :నృత్య సంగీతాలు ప్రాచీన కళా రూపాలనీ భారతీయ సంస్కృతి సంపద అని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం న్యాయ మూర్తి జస్టిస్ లక్ష్మీ నారాయణ అలిశెట్టి అన్నారు. తెలుగు విశ్వవిద్యాలయం లోని ఎన్‌టిఆర్ కళా మందిరంలో ప్రముఖ సంస్కృతిక సంస్థ నవ్య నాటక సమితి నిర్వహణలో రాష్ట్ర సంగీత నాటక అకాడమీ సౌజన్యంతో 49 వ జాతీయ స్థాయి సంగీత నృత్య పోటీలు గురువారం ప్రారంభమైయ్యాయి. ముఖ్య అతిథిగా జస్టిస్ లక్ష్మీ నారాయణ పాల్గొని పోటీలను ప్రారంభించారు. అయన మాట్లాడుతూ సామ వేదము సంగీతంతో కుడి ఉన్నదన్నారు. నాట్య శాస్త్రమూ మహా భారతంలో బృహన్నల ఉత్తరకు నాట్య శిక్షణ ఇచ్చిన విషయం గుర్తు చేస్తూ శివుడు శివ తాండవం పార్వతి లాస్య నర్తనకు ప్రఖ్యాతి గాంచారని చెప్పారు.

# అల్ట్రావయొలెట్ రిటైల్ నెట్‌వర్క్ విస్తరణ

- ఎఫ్77 మాచ్2 ఇ-బైక్ విడుదల

ప్రజాశక్తి - బిజినెస్ బ్యూరో

సూపర్ ఇవి బైక్ తయారీదారు అల్ట్రావయోలెట్ తన రిటైల్ నెట్‌వర్క్‌ను హైదరాబాద్‌కు విస్తరించింది. కొండాపూర్‌లో ఏర్పాటు చేసిన యువి స్పేస్ స్టేషన్‌ను గురువారం ఆ సంస్థ కో-ఫౌండర్, సిఇఒ నారాయణ్ సుబ్రమణ్యియన్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నారాయణ్ మీడియాతో మాట్లాడుతూ.. తమ సంస్థ ఐదు నగరాల్లో కార్యకలాపాలను కలిగి ఉందన్నారు. 2024 మార్చి ముగింపు నాటికి మరో ఐదు స్టోర్లను ఏర్పాటు చేయడం ద్వారా 10 అవుట్‌లెట్‌లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఎఫ్77 మాచ్2లో 7.1కిలోవాట్ బ్యాటరీ వేరియంట్ ధరను రూ.2.99 లక్షలుగా, 10.3 కిలోవాట్ ధరను రూ.3.99 లక్షలుగా నిర్ణయించామన్నారు. ఇది ఒక్క సారి ఛార్జింగ్‌తో 333 కిలోమీటర్లు ప్రయాణించగలదన్నారు, బెంగళూరు లోని తమ ఆర్అండ్‌డి, తయారీ కేంద్రానికి రూ.400 కోట్ల పెట్టుబడులు పెట్టామన్నారు. ఇది గంటకు 155 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించగలదన్నారు.

# ప్రతిపక్షాల గోబెల్స్ ప్రచారం నమ్మొద్దు

- రైతు సంక్షేమమే ధ్యేయం : మంత్రి జూపల్లి
- పార్టీ కోసం పనిచేసిన వారికే పదవులు
- నాగర్‌కర్నూల్ ఎంపి డాక్టర్ మల్లు రవి

కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ప్రజాప్రభుత్వంపై ప్రతిపక్ష పార్టీల గ్లోబెల్స్ ప్రచారాన్ని రైతులు, ప్రజలు నమ్మొద్దని ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మహబూబ్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం గురువారం స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. బెక్కెరి అనిత చైర్‌పర్సన్‌గా, విజయ్ కుమార్ వైస్ చైర్మన్‌గా, కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. రైతు సంక్షేమమే ధ్యేయంగా సీయం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. రుణమాఫీతో రైతాంగాన్ని రుణ విముక్తి చేశారని తెలిపారు. అధికారం కోల్పోయిన నిరాశలో బిఆర్ఎస్ మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు ప్రజాప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. త్వరలో ఎకరానికి ఏడాదికి రూ.15 వేల రైతు భరోసా ఇస్తామని, ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లకు నిధులు మంజూరు చేసినట్టు తెలిపారు. రైతుల ఆదాయం పెంచేందుకు ఎన్ని మార్గాలు ఉన్నాయో కొత్తగా ఎన్నికైన ఈ కమిటీ అధ్యయనం చేసి అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. నాగర్ కర్నూల్ ఎంపి డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా.. పార్టీ అభివృద్ధి కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికీ పదవులు తప్పక వస్తాయని తెలిపారు. రైతు రుణమాఫీలో సాంకేతిక కారణాల వల్ల అందని వారికి ప్రభుత్వం వర్తింపచేస్తుందని తెలిపారు. దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీ విగ్రహాన్ని కూల్చే దమ్ము బిఆర్ఎస్ పార్టీకి లేదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి, డిసిసిబి చైర్మన్ మామిళ్ల విష్ణువర్ధన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు ఎన్‌పి వెంకటేష్, సంజీవ్ ముదిరాజ్, అధికార ప్రతినిధి జై అక్బర్ పాల్గొన్నారు.

# విద్యా సంస్థలకు ఆక్సిలో డైరెక్ట్ ఫండింగ్

ప్రజాశక్తి - బిజినెస్ బ్యూరో

వ్యాపార విభాగం పాఠశాలలు, విద్యా సంస్థలు సౌకర్యాల అభివృద్ధికి నిధుల అవసరాల కోసం 'డైరెక్ట్ ఫండింగ్' పథకాన్ని ప్రారంభించినట్లు ఆక్సిలో ఫిన్‌సర్వ్‌లోని ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూషనల్ లోన్ (ఇఐఎల్) ప్రకటించింది. తమ వెబ్‌సైట్ ద్వారా నేరుగా సంప్రదించే విద్యా సంస్థలకు ప్రాసెసింగ్ ఫీజులో 25 శాతం తగ్గింపును పొందవచ్చని పేర్కొంది. విద్యా సంస్థలు తమ మౌలిక సదుపాయాలను మెరుగు పరచడానికి, ఆధునీకరించడానికి కావాల్సిన నిధులు అందించనున్నట్లు ఆక్సిలో ఫిన్‌సర్వ్ ఎండి, సిఇఒ నీరజ్ సక్సేనా తెలిపారు.

# సురవరం ప్రతాపరెడ్డి స్ఫూర్తితో ఉద్యమం

ప్రజాశక్తి - కల్చరల్ : సురవరం ప్రతాపరెడ్డి తెలంగాణ అస్తిత్వ ఉద్యమ ప్రతీక అని పూర్వ శాసన సభ్యుడు నంద్యాల నరసింహ రెడ్డి అన్నారు శ్రీ త్యాగరాయ గానసభలోని గుండవరపు హనుమంతరావు కళా వేదికపై గాన సభ నిర్వహిస్తున్న ఎందరో మహానుభావులు కార్యక్రమ పరంపరలో భాగంగా సాహితీ వేత్త పత్రికా రచయిత ఉద్యమ కారులు సురవరం ప్రతాపరెడ్డి సంస్మరణ సమావేశం జరిగింది ముఖ్య అతిథిగా కామ్రేడ్ నంద్యాల నరసింహ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ సురవరం ప్రతాప రెడ్డి గోల్కొండ పత్రిక సంపాదకుడుగా తెలంగాణ సాయుధ పోరాటం లోనూ అనంతరం తొలి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని వివరించారు రాజకీయాలకు అతీతంగా ఆయన అందరి అభిమానం పొందిన నిస్వార్ధ నాయకుడు అని కొనియాడారు. గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అధ్యక్షత వహించిన సభలో సాహితీ వేత్త రమణ వెలమకన్ని కీలక ప్రసంగంలో సురవరం ప్రతాపరెడ్డి జీవిత విశేషాలు తెలిపారు గాయని గరిమెళ్ల సీతదేవి పాల్గొన్నారు.

# పోలీసులు నిష్పక్షపాతంగా పని చేయాలి

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

పోలీసులు నిష్పక్షపాతంగా పని చేయాలని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే జి.జగదీష్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం హైదరాబాద్‌లో జగదీష్ రెడ్డి, తదితరులు డిజిపిని కలిసి వినతిపత్రం అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ నాయకులపై జరుగుతున్న దాడుల్లో కింది స్థాయి పోలీసుల పాత్ర ఉంటున్నదని వారు ఆరోపించారు. ఖమ్మంలో పరామర్శకు వెళ్లిన వారిపై, సిద్దిపేట హరీశ్‌రావు క్యాంపు కార్యాలయంపై, కౌశిక్ రెడ్డి ఇంటిపై జరిగిన దాడుల్లో కింది స్థాయి పోలీసుల పాత్ర ఉందని తెలిపారు. పోలీసులు గౌరవాన్ని కాపాడుకోవాలని కోరారు. రేవంత్ రెడ్డి వ్యవహారం సిఎం స్థాయికి తగ్గట్టు లేదని విమర్శించారు.

**మహారాజశ్రీ 6వ అదనపు జిల్లా జడ్జి కోర్టు : కాకినాడ**
**I.A.No.271/2021, A.S.No.38/2021**
Between
**నీలి సత్యవతి** ... పిటీషనర్/అప్పీలెంట్
మరియు
**గెద్దం వీరభద్రరావు & వగైరా** .. రెస్పాండెంట్లు
**R2 గెద్దం రాంబాబు,**
S/o. వీరభద్రరావు, డోర్‌నెం. 151/7, L.I.G. ఫేజ్ -III K.P.H.B. కోలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్

పై నెంబరు I.A.No. 271/2021 లో మరియు A.S.No. 38/2021లలో మీరు 2వ రెస్పాండెంట్ అయ్యి వున్నారు. శ్రీ కోర్టువారి నుండి మీకు ఎన్నిసార్లు నోటీసులు మరియు సమన్లు పంపినను తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. పై నెంబరు పిటీషన్ మరియు అప్పీల్ **ది. 14-10-2024** సం॥ తేదిన వాయిదా అయ్యి వున్నది. కావున మీరు పై తేదీన పైన తెలిపిన కోర్టులో **ఉదయం గం. 10.30 ని॥లకు** హాజరై ఆక్షేపణలు తెలియపరచు కోవలెను. లేనియెడల పై పిటీషన్ మరియు అప్పీల్ తమ పరోక్షమున తీర్మానము చేయబడునని ఇందు మూలముగా తెలియపరచటమైనది.

By Court Order
**కాకర వెంకటేశ్వరరావు,** అడ్వకేట్,
డోర్‌నెం. 12-1-40, జవహర్ వీధి, కాకినాడ
ఫోన్: 0884-2367503, 98483 14081
కాకినాడ
14-9-2024

**IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE CUM JUDICIAL MAGISTRATE OF FIRST CLASS: PUTTUR**
**I.A.No. 400 of 2023**
**O.S.No. 176 of 2018**
Between:
M.Bhaskar Reddy
**...Petitioner/ 1st Defendant**
And:
B.Anuradha and others
**...Respondents/1st plaintiff and D2 and D3**
***Summons to the 1st Respondent/1st plaintiff***
Sir 1) B. Anuradha, wife of B. Ramarajula Reddy, r/at Kotarlapalli village, Kothapallimitta Post, S.R.Puram Mandal, Chittoor Dt. A.P. Now residing at H.No. 13-9-152, Panduranganagar Santhanagar Post, Hyderabad, Telangana State.
Please take notice that the above I.A.No. 400 of 2023 in suit O.S.No. 176 of 2018 is posted to 23-09-2024 for your appearance before the said court. Please be present on the said date before the said court at 10-30 A.M. either in person or through an Advocate and to raise objections if any, failing which the matter will be decided in your absence as ex-parte.
Hearing date:
**Sri N. VISWANADHA REDDY,**
Advocate, Chittoor
Cell No:910041071

**IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE CUM JUDICIAL MAGISTRATE OF FIRST CLASS: PUTTUR**
**I.A.No.401 of 2023,O.S.No.176 of 2018**
Between:
M.Bhaskar Reddy **...Petitioner/ 1st Defendant**
**And:**
B.Anuradha and others
**...Respondents/1st plaintiff and D2 and D3**
***Summons to the 1st Respondent/1st plaintiff***
1) B. Anuradha, wife of B. Ramarajula Reddy, r/at Kotarlapalli village, Kothapallimitta Post, S.R.Puram Mandal, Chittoor Dt. A.P. Now residing at H.No.13-9-152, Panduranga nagar Santha nagar Post, Hyderabad, Telangana State.
Please take notice that the above I.A.No. 400 of 2023 in suit O.S.No.176 of 2018 is posted to 23-09-2024 for your appearance before the said court. Please be present on the said date before the said court at 10-30 A.M. either in person or through an Advocate and to raise objections if any, failing which the matter will be decided in your absence as ex-parte.
Hearing date:
**Sri N. VISWANADHA REDDY,**
Advocate, Chittoor
Cell No:910041071

**IN THE COURT OF THE HON'BLE Ist SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT: HYDERABAD**
**S.OP. 109 OF 2024**
BETWEEN:
Yalamati Dinakar and Another
... Petitioners
AND
Union Bank of India and Others
.... Respondents
**To,**
**ALL CONCERNED**
It is to inform that above case if filed for the grant of succession Certificate in favour of the petitioners as successors of Late Y. Asheervadham for the amounts lying with union Bank of India. The Hon'ble Court was pleased to ordered publication against all concerned and posted the matter on 18/10/2024.
Therefore, interest party/objectors if any, may appear before the Hon'ble Ist Senior Civil Judge, City Civil Court, Hyderabad in the above S.OP. 109/2024 on **18/10/2024** at 10.30 am either in person or through advocate having any objection in granting succession in favour of the petitioners.
//By order of the Hon'ble Court//
**KOTHA KRISHNA REDDY**
ADVOCATE
8-41/26/202, II Floor,Neeraja Apartment, West Balaji Hills, Boduppal, Hyderabad -39.
Cell : 9885804955

**IN THE COURT OF THE HON'BLE XXII JR. CIVIL JUDGE CITY CIVIL COURT AT HYDERABAD**
**O.S.NO.5499 OF 2023.**
**Between:**
Radiant Systems (India) Pvt. Ltd... Rep. by its Associate Director, Mr. B.Satyanarayana, H.No.8-2-120/113, 3rd Floor, Block-C Sanali Info Park, Road No.2. Banjara Hills. Hyderabad-500034.
**...Plaintiff**
**AND**
Mr. Manchala Bhanu Prakash & others
**...Defendants**
**To**
1.Mr. Manchala Bhanu Prakash S/o. Manchala Venkat Narayana Rao Aged about 26 Years, Occ: Employee H.No.16-3-867/1, Ekshilla Nagar, Vidya Nagar, Warangal,TS. PIN-506002.
2.Sri M. Laxmi Prasanna S/o. P.Subrahmanyam Aged about 48 Years, Occ: Teacher H.No.16-3-867/1, Ekshilla Nagar, Vidya Nagar, Warangal, TS PIN-506002.
3. M Pavan Kalyan S/o. M.Venkata Narayana Aged about 25 Years, Occ: Employee H.No.16-3-867/1. Ekshilla Nagar, Vidya Nagar, Warangal,TS PIN-506002.
It is hereby notified that the Plaintiff filed the above Suit against you for recovery of amount and the above OS NO 5499 of 2023 is posted to 04-10-2024 for your appearance.
Therefore, you are hereby requested to appear on 04-10-2024 at 10.30AM before the above said court in the above matter, failing which the matter will be decided ex- parte.
**// BY ORDER//**
**K.GOPAL**
**G.L. NARENDER**
**A.V. NARAYANA RAO**
**R.VIJAYA LAKSHMI**
Advocates
#2-3-512/105, Bapunagar, Amberpet, Hyderabad-13.

**IN THE COURT OF THE HON'BLE XXII JR. CIVIL JUDGE CITY CIVIL COURT AT HYDERABAD**
**O.S.NO. 5500 OF 2023**
**Between:**
Radiant Systems (India) Pvt. Ltd., Rep. by its Associate Director, Mr. B.Satyanarayana, H.No.8-2-120/113, 3rd Floor, Block-C Sanali Info Park, Road No.2, Banjara Hills, Hyderabad-500034.
**...Plaintiff**
**AND**
Mr. Mukkera Sai Ram & others
**... Defendants**
**To**
1.Mr. Mukkera Sai Ram S/o. Mr. Mukkera Ramesh Aged about 26 Years, Occ: Employee H.No.16-4-1042 Shivanagar, Opp: Vandana High School, Warangal, TS-506002.
2. Sri M.Ramesh S/o.M.Ilaiah Aged about 49 Years, Occ: Business H.No.16-4-1042 Shivanagar, Opp:Vandana High School, Warangal, TS-506002.
3 Sri P.Rakesh S/o. P.Komuraiah Aged about 25 Years, Occ: Employee H.No.16-4-1042 Shivanagar, Opp:Vandana High School, Warangal, TS-506002.
It is hereby notified that the Plaintiff filed the above Suit against you for recovery of amount and the above OS NO 5500 of 2023 is posted to 04-10-2024 for your appearance.
Therefore, you are hereby requested to appear on 04-10-2024 at 10.30AM before the above said court in the above matter, failing which the matter will be decided ex- parte.
**// BY ORDER//**
**K.GOPAL**
**G.L.NARENDER**
**A.V. NARAYANA RAO**
**R.VIJAYA LAKSHMI**
Advocates
#2-3-512/105, Bapunagar, Amberpet, Hyderabad-13.

**IN THE COURT OF THE HON'BLE XXII JR. CIVIL JUDGE CITY CIVIL COURT AT HYDERABAD**
**O.S.NO.5503 OF 2023**
**Between:**
Radiant Systems (India) Pvt. Ltd... Rep. by its Associate Director. Mr. B.Satyanarayana, H.No.8-2-120/113. 3rd Floor, Block-C Sanali info Park, Road No.2, Banjara Hills. Hyderabad-500034.
**...Plaintiff**
**AND**
Mr. Mohd baba Faqruddin & others
**... Defendants.**
**To**
1.Mr. Mohd baba Faqruddin S/o. Mr. Mohd jahangir Aged about 23 Years, Occ: Employee H.No.10-06-119/1 First Lancer, Ahmed nagar, Asif Nagar, Humayun Nagar, Hyderabad-500028.
2. Smt. Ahmadi Begum C/o. Syed mohsin Uddin Hussain Aged about 28 Years, H.No.18-13-132/A/44/1, Ahmed Nagar, Bandlaguda, Hyderabad-500005.
3 Mr. Mohd. Jahangir S/o. Mohd. Haneef Aged about 45 Years, H.No.10-6-119/1 Ahmed Nagar, Masab Tank, Asif Nagar, Hyderabad-500028
It is hereby notified that the Plaintiff filed the above Suit against you for recovery of amount and the above OS NO 5503 of 2023 is posted to 04-10-2024 for your appearance.
Therefore, you are hereby requested to appear on 04-10-2024 at 10.30AM before the above said court in the above matter, failing which the matter will be decided ex- parte.
**// BY ORDER//**
**K.GOPAL**
**G.L.NARENDER**
**A.V. NARAYANA RAO**
**R.VIJAYA LAKSHMI**
Advocates
#2-3-512/105, Bapunagar, Amberper, Hyderabad-13.

# హైడ్రా పేరుతో పేదల ఇళ్లు కూల్చొద్దు

- వారికి ప్రత్యామ్నాయం చూపాకే నిర్ణయం తీసుకోవాలి
- అక్రమ నిర్మాణాల కూల్చివేతలు స్వాగతిస్తున్నాం
- ఆర్డినెన్స్ వెంటనే తేవాలి
- వ్యవసాయ కార్మిక సంఘం రౌండ్‌టేబుల్‌లో ఎమ్మెల్సీ నర్సిరెడ్డి
- హైడ్రా చట్టం చేయాలి : సారంపల్లి

రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

చెరువులు, నాలా స్థలాలతోపాటు బఫర్‌జోన్, ఎఫ్‌టిఎల్ పరిధిలోని చేపట్టిన నిర్మాణాలను హైడ్రా కూల్చివేయడాన్ని స్వాగతిస్తున్నామని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. అయితే ఆ పేరుతో పేదల ఇళ్లను కూల్చొద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 'చెరువులు, నాలాలను కాపాడే పేరుతో హైడ్రా పేదలను రోడ్డున పడేయొద్దు- పేదల ఆస్తులకు ప్రత్యామ్నాయం చూపాలి'అనే అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన నర్సిరెడ్డి మాట్లాడుతూ పేదలకు నష్టం జరగకుండా హైడ్రా చర్యలుండాలని కోరారు. చెరువులు, నాలాలు, బఫర్‌జోన్, ఎఫ్‌టిఎల్ పరిధిలో పేదలు ఎక్కడ ఇల్లు కట్టినా ప్రత్యామ్నాయం చూపకుండా వాటిని కూల్చొద్దని డిమాండ్ చేశారు. వాణిజ్యపరంగా వాడుకుంటున్న నిర్మాణాలను కూల్చివేసి ఆ స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని చెప్పారు. ఎన్ కన్వెన్షన్ కూల్చివేతను స్వాగతిస్తున్నామని అన్నారు. పేదలకు ఇబ్బంది కలగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం, హైడ్రాపై ఉందన్నారు. ఒకవేళ పేదలకు ఇబ్బంది కలిగితే వ్యవసాయ కార్మిక సంఘం చేపట్టే పోరాటంలో తానూ భాగస్వామి అవుతానని చెప్పారు. అధ్యక్షత వహించిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి నాగయ్య మాట్లాడుతూ చెరువులు, నాలాలను కాపాడాలనే పేరుతో అక్రమ నిర్మాణాలను కూల్చివేయడం పట్ల అభ్యంతరం లేదన్నారు. దీన్ని ఆసరా చేసుకుని పేదల ఇళ్లను కూల్చివేయొద్దని డిమాండ్ చేశారు. ప్రత్యామ్నాయం చూపకుండా విధ్వంసం చేయొద్దని కోరారు.

**చట్టం లేకుండా హైడ్రా చర్యలు సరికాదు : సారంపల్లి**

చట్టం లేకుండా హైడ్రా పేరుతో చర్యలు చేపట్టడం, నిర్మాణాలను కూల్చివేయడం సరైంది కాదని ఎఐకెఎస్ సీనియర్ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి అన్నారు. లొసుగుల్లేకుండా హైడ్రా చట్టం తక్షణమే చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ తర్వాతే ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని కోరారు. కీర్తికోసం, స్వప్రయోజనాల కోసం కాకుండా మూసీ సుందరీకరణను చేపట్టాలని సూచించారు. సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ హైడ్రా పేరుతో పోలీసు రాజ్యం తేవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చూస్తున్నారని విమర్శించారు. కూల్చివేతల్లో పేదలు, ధనవంతులను ఒకేగాటన కట్టొద్దని కోరారు. పేదలకు అన్యాయం జరిగితే పోరాటం చేస్తామన్నారు. ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి అబ్బాస్ మాట్లాడుతూ హైడ్రాకు నిజాయితీ, పారదర్శకత, మానవత్వం ఉండాలని సూచించారు. పేదలు, ధనవంతులను ఒకేరకంగా చూడొద్దని చెప్పారు. మూసీ పరివాహక ప్రాంతంలో 13 వేల కుటుంబాలున్నాయని, వారికి ప్రత్యామ్నాయ ఇళ్లు కట్టించిన తర్వాతే కూల్చాలని డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు మాట్లాడుతూ చెరువులు, నాలాల పరిరక్షణకు తెచ్చిన హైడ్రాను స్వాగతిస్తున్నామని అన్నారు. అది పక్షపాతంతో వ్యవహరించొద్దని, పారదర్శకంగా వ్యవహరించాలని కోరారు. గత ప్రభుత్వాల కాలంలో వివిధ శాఖల అధికారులు ఆ భూముల్లో నిర్మాణాలకు అనుమతులు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. పేదలకు ప్రత్యామ్నాయం చూపకుండా ఏకపక్షంగా ఇండ్లను కూల్చడం సరైంది కాదన్నారు. హైడ్రాకు సమగ్ర ప్రణాళిక ఉండాలని సూచించారు. త్వరలోనే హైడ్రా కమిషనర్ రంగనాథ్, సిఎం రేవంత్‌రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పిస్తామన్నారు. తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీరాం నాయక్ మాట్లాడుతూ పేదలే లక్ష్యంగా హైడ్రా కూల్చివేతలున్నాయని విమర్శించారు. 20, 30 ఏళ్లుగా నివసిస్తున్న పేదలకు నోటీసులివ్వకుండా కూల్చడం సరైంది కాదన్నారు. దుర్గం చెరువు, హుస్సేన్ సాగర్ ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్ పరిధిలోని నిర్మాణాల జోలికి వెళ్లడం లేదన్నారు. వాటిని కూల్చాలంటూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో హైడ్రాను ప్రశ్నించాలని చెప్పారు. కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్‌బాబు మాట్లాడుతూ పేదలకు అన్యాయం చేయొద్దని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రజకసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి ఆశయ్య మాట్లాడుతూ హైడ్రా వల్ల పేదల్లో భయాందోళన ఉందనీ, వారిలో భరోసా కల్పించాలని కోరారు. మత్స్యకారులు, మత్స్యకార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ మాట్లాడుతూ హైదరాబాద్‌లోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా హైడ్రాను విస్తరించి చెరువులు, కుంటలను కాపాడాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి ప్రసాద్, తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ నాయక్, మత్స్య సహకార సంఘాల చైర్మెన్ కొప్పు పద్మ, తెలంగాణ రజక సంఘం నాయకులు జి నరేష్, డిబిఎఫ్ నాయకులు స్వామి, డివైఎఫ్ఐ నగర కార్యదర్శి ఎండి జావీద్, ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్షులు లెనిన్, సిఐటియు నాయకులు మహేందర్, రాములు, కెవిపిఎస్ నాయకులు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న సిఐటియు నాయకులు

## ఆరోగ్యమిత్రలకు డాటా ప్రాసెసింగ్ ఆఫీసర్ క్యాడర్ కల్పించాలి : భూపాల్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఆరోగ్య మిత్రలకు డాటా ప్రాసెసింగ్ ఆఫీసర్ క్యాడర్ కల్పించాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర గౌరవ అధ్యక్షులు భూపాల్ అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని ముషీరాబాద్ గోల్కొండ చౌరస్తా వద్ద ఆరోగ్య మిత్రలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆరోగ్యశ్రీ పథకం, ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్, ఆయుష్మాన్ భారత్, జర్నలిస్ట్‌హెల్త్ స్కీమ్ పథకాలకు సంబంధించి ప్రభుత్వ, ప్రయివేటు ఆస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఎంబిఎ, పిజి, డిగ్రీ అర్హతతో ఆరోగ్యమిత్రలు 24 గంటలు విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రజలకు ఆరోగ్యశ్రీ సేవలను అత్యంత చేరువ చేస్తూ 16 సంవత్సరాలుగా అవుట్‌సోర్సింగ్ విధానంలో పని చేస్తున్నారని చెప్పారు. లక్షల మందికి ఆపరేషన్స్ ఈ పథకంలో జరిగాయని ఈ మధ్యనే రాష్ట్ర ప్రభుత్వం అభినందించిందని గుర్తు చేశారు. ఇప్పటివరకు ఎన్నో అవార్డులు సాధించి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచి.. దేశవ్యాప్తంగా మంచి పేరు తీసుకురావడంలో ఆరోగ్య మిత్రలు ఎంతో కృషి చేశారన్నారు. అయితే, వీరికి ఇస్తున్న వేతనాలు తక్కువగా ఉండటంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇస్తున్న వేతనంలో సగం రవాణా ఖర్చులకు, మిగతా వేతనం ఇంటి అద్దెకు పోవడంతో కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. కనీస వేతనం రూ.35 వేలు ఇవ్వాలని, టిఎ, డిఎ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. ఆరోగ్యశ్రీలో ఖాళీ పోస్టులను భర్తీ చేసి, సీనియారిటీ ప్రకారం ప్రమోషన్స్ ఇవ్వాలన్నారు. విధి నిర్వహణలో మరణించిన ఉద్యోగికి ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా, ఉద్యోగులందరికీ హెల్త్ కార్డ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యశ్రీ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షుడు గిరి యాదయ్య, ప్రధాన కార్యదర్శి ఎం కుమార్, వివిధ జిల్లాల నాయకులు పాల్గొన్నారు.

## నిజాం రాచరికంపై పోరాడింది కమ్యూనిస్టులే..

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

నిజాం రాచరికంపై పోరాడింది కమ్యూనిస్టులేనని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం వార్షికోత్సవాల సందర్భంగా గురువారం హైదరాబాద్ ట్యాంక్ బండ్ వద్ద ఉన్న మగ్దూమ్ మొహియుద్దీన్ విగ్రహం నుంచి బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం వరకు సిపిఎం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా.. భూమి, భుక్తి కోసం, వెట్టి చాకిరీ నుంచి విముక్తి కోసం పోరాడింది కమ్యూనిస్టులేనని వివరించారు. తెలంగాణ ప్రాంతంలో వేల ఎకరాల భూములను పంచింది, నిజాం పాలన విముక్తి కల్పించి.. ప్రజాస్వామ్యాన్ని ప్రతిష్టించింది కమ్యూనిస్టులు సాగించిన పోరాటమేనని గుర్తు చేశారు. అప్పటినుంచి ఇప్పటివరకు కమ్యూనిస్టులు నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ అలుపెరుగని కృషి చేస్తున్నారన్నారు. అయితే, స్వాతంత్ర్య పోరాటంలో, నిజాం వ్యతిరేక సాయుధ రైతాంగ పోరాటంలో ఎలాంటి భాగస్వామ్యం లేని ఆర్ఎస్ఎస్, బిజెపి ఇప్పుడు రాజకీయ ప్రయోజనాల కోసం మతవిద్వేషాలు రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలను వంచించడమే కాకుండా ఉద్యమాలను అణచివేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న నాయకులను తరిమి కొట్టడానికి ప్రజలు ఏకం కావాలని పిలుపునిచ్చారు. కమ్యూనిస్టులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటారని, పోరాటంలో తోడుగా ఉంటారని తెలిపారు. ఈ ర్యాలీలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డిజి నర్సింహారావు, నగర కార్యదర్శి ఎం శ్రీనివాస్, నగర కార్యదర్శివర్గ సభ్యులు ఎం శ్రీనివాసరావు, ఎం వెంకటేష్, ఎం మహేందర్, ఎం దశరథ్, కె రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి రూ.10.25 కోట్ల విరాళం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ముఖ్యమంత్రి సహాయనిధికి సింగరేణి సంస్థ రూ.10,25,65,273 విరాళాన్ని అందజేసింది. ఆ సంస్థ ఎండి బలరాం, కార్మిక సంఘాల నేతలు డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్కను కలిసి చెక్కును అందజేశారు. .సిఎం సహాయ నిధికి సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు రూ.2.50 లక్షలు, ఫిల్మ్‌నగర్ కల్చరర్ సెంటర్ ప్రెసిడెంట్ ఘట్టమనేని ఆదిశేషగిరి రావు రూ25 లక్షలు అందజేశారు.

## సేయింట్ థామస్ స్కూల్‌లో ఉపాధ్యాయుడి అసభ్య ప్రవర్తన!

- విధుల నుంచి తప్పించాలని విద్యార్థుల తల్లిదండ్రుల వినతి
- చర్యలు తీసుకున్న ప్రిన్సిపల్‌పైనే యాజమాన్యం వేటు
- తప్పు చేశాడని ఆరోపణలు ఎదుర్కొంటున్న టీచర్ మళ్లీ విధుల్లోకి..

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

పాఠాలు చెప్పాల్సిన ఉపాధ్యాయుడు విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడు.. బాలికలపై వికృత చేష్టలకు పాల్పడుతున్నాడు. బాత్రూమ్‌లకు వెళ్లిన సమయంలో వీడియో తీసేందుకు యత్నిస్తున్నాడంటూ విద్యార్థినులు ఆరోపించారు. ఈ క్రమంలో అతన్ని విధుల నుంచి తప్పించాలంటూ తల్లిదండ్రులు పాఠశాల నిర్వాహకులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటన నల్లగొండ జిల్లా పెద్దవూర మండలం వెల్మగూడెంలో ఆక్స్‌ఫర్డ్ మన్యూ రత్ ఎడ్యుకేషన్ సొసైటీ ట్రస్ట్ ఆధ్వర్యంలో నడుస్తున్న సెయింట్ థామస్ ఉన్నత పాఠశాలలో ఆలస్యంగా వెలుగులోకొచ్చింది. ఆగస్టు 17న ఘటన జరిగితే.. మూడు నాలుగు రోజులుగా తల్లిదండ్రులు పెట్టిన లెటర్ వైరల్ అవుతుండటం గమనార్హం. విద్యార్థినులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి..

సెయింట్ థామస్ ఉన్నత పాఠశాలలో ఎల్‌కెజి నుంచి 9వ తరగతి వరకు ఉంది. ఇందులో 480 మంది విద్యార్థులు చదువుతున్నారు. కేరళకు చెందిన ఒక ఉపాధ్యాయుడు అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడని విద్యార్థినులు తెలిపారు. "బాత్‌రూమ్‌లకు వెళ్లే సమయంలో అక్కడికెళ్లి వీడియో తీసేందుకు యత్నించాడు. బాత్‌రూముల్లోకి తొంగి చూడటం లాంటి వికృత చేష్టలకు పాల్పడుతున్నాడు" అని విద్యార్థినులు తల్లిదండ్రులకు చెప్పారు. తల్లిదండ్రులు సంతకాలు చేసిన లెటర్‌ను ఆగస్టు 17న ప్రిన్సిపల్‌కు అందజేశారు. జాన్‌రీన్ అనే టీచర్‌ను తొలగించాలని కోరారు. అనంతరం అప్పటి ప్రిన్సిపల్ ఉపాధ్యాయున్ని విధుల నుంచి తప్పించారు. ఈ విషయం తెలుసుకున్న ఆక్స్‌ఫర్డ్ మన్యూ రత్ సొసైటీ ట్రస్ట్ చైర్మన్ అజయ్ థామస్ అమెరికా నుంచే ప్రిన్సిపల్‌ను విధుల నుంచి తొలగించారు. తప్పు చేశాడని ఎవరిపై తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారో.. ఆ టీచర్‌నే మళ్లీ విధుల్లోకి తీసుకున్నారు. ఈ విషయంపై మండల విద్యాశాఖ అధికారులకు తెలిసినా పట్టించుకోలేదని తెలిసింది. ఈ విషయంపై కొత్తగా వచ్చిన ప్రిన్సిపల్‌ను వివరణ అడగ్గా.. తాను వచ్చి వారం రోజులే అయిందన్నారు. గతంలో ఏం జరిగిందో తనకు తెలియదని, ప్రస్తుతం ఏడుగురు టీచర్లు బిఇడి, ఎంఇడి చేసిన వాళ్లు ఉన్నారని చెప్పారు. మిగతా వాళ్లంతా డిగ్రీ, ఇంటర్ పూర్తి అయినవాళ్లున్నారన్నారు. ప్రస్తుతం స్కూల్‌లో ఎలాంటి ఇబ్బందులూ లేవని చెప్పారు. ఉపాధ్యాయుడు జాన్‌రిన్‌ను విషయంపై వివరణ కోరగా.. గత ప్రిన్సిసల్ తనపై కావాలనే నిందలు మోపారన్నారు. తాను బాత్రూముల్లోకి తొంగి చూడలేదన్నారు.

## హామీల మేరకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలి

- అంగన్ వాడీ యూనియన్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కాంగ్రెస్ ప్రభుత్వం, ఐసిడిఎస్ మంత్రి, ఐసిడిఎస్ డైరెక్టర్ ఇచ్చిన హామీల మేరకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలనీ, అందు కోసం కొత్త జీవో తక్షణం విడుదల చేయాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు కె సునిత, ప్రధాన కార్యదర్శి పి జయలక్ష్మి, కోశాధికారి పి మంగా, ఉపాధ్యక్షులు డి సునీత, రాష్ట్ర నాయకులు బి లలిత, బాబాయ్, కె నర్సమ్మ, ఎస్ లక్ష్మిలు ఐసిడిఎస్ మంత్రి సీతక్క, ఆ శాఖ ముఖ్య కార్యదర్శి వాకాటి కరుణను కలిసి వినతిపత్రాలు సమర్పించారు. జిఓ నెంబర్ 10 ప్రకారం తక్కువ డబ్బులు చెల్లించి ఇంటికి పంపించే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని కోరారు. వరంగల్ జిల్లా ఆర్జ్యా తండాలో మూడవ తరగతి ప్రారంభం తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు.

త్వరలోనే జిఓ జారీ చేస్తామని వాకాటి కరుణ చెప్పగా, యూనియన్ నాయకులు జిఓ చాలా ఆలస్యమవుతోందని, 65 ఏళ్లు నిండి ఇంటికి వెళ్లిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ రాక ఆందోళన చెందుతున్నారని తెలిపారు. కొత్త జిఓ రాక కోసం ఎదురు చూస్తున్న సమయంలో పాత జిఓ ప్రకారమే అకౌంట్లలో డబ్బులు వేయడంతో మరింత ఆందోళనకు గురి చేస్తోందని తెలిపారు. ఇప్పుడు తక్కువ డబ్బులు పడిన వారికి కొత్త జిఓ వచ్చాక మిగిలిన డబ్బులు ఇస్తారా? అని ప్రశ్నించారు. కొత్త జిఓ వచ్చాక మిగిలిన డబ్బులు చెల్లిస్తామని కరుణ హామీ ఇచ్చారు. ఐసిడిఎస్ స్వతంత్రంగా ఉంటుందని, ప్లే స్కూల్ లాంటిది పెట్టాల్సి వస్తే అంగన్‌వాడీ టీచర్లతోనే నడుపుతామని స్పష్టం చేశారు.

## ఒకే దేశం- ఒకే ఎన్నికపై కేబినెట్ నిర్ణయమేంది?

- ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న బిజెపి
- ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

'ఒకేదేశం-ఒకే ఎన్నిక'పై కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని దేశ ప్రజలకు వెల్లడించాలని ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిజెపి నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. ఈ ఎన్నికపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవిద్ ఇచ్చిన నివేదికలో అసలు వాస్తవాలే లేవని చెప్పారు. ఎన్నిక విధానంపై దేశంలో ఎవరితో సంప్రదించారో చెప్పాలని ప్రశ్నించారు. గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఈఎన్నికపై దేశ ప్రజలకు కేంద్రం ఒక స్పష్టతనివ్వాలని కోరారు. జమిలి ఎన్నికలను నిర్వహించాల్సి వస్తే 18 సవరణలు చేయాల్సి ఉంటుందని గుర్తు చేశారు. ప్రస్తుతం నాలుగు రాష్ట్రాల్లో ఒకేసారి ఎన్నికలను నిర్వహించలేకపోతున్నామనీ, దేశమంతా ఒకేసారి ఎన్నికల నిర్వహణ ఎలా సాధ్యమని నిలదీశారు. లోక్‌సభలో 362 ఎంపిలు, రాజ్యసభలో 164 ఎంపీల మద్దతు ఇవ్వాల్సిన అవసరముందని చెప్పారు. 14 రాష్ట్రాల ప్రభుత్వాలూ దీనికి మద్దతునివ్వాలని కోరారు. దేశ ప్రజల దృష్టి మళ్లించేందుకు ఇలాంటి డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. 'ఒకే దేశం -ఒకే ఎన్నిక అని చెప్పేందుకు ఈజీగా, వినేందుకు బాగుంది' తప్ప ఆచరణలో అది సాధ్యం కాదని అభిప్రాయపడ్డారు. పెద్దనోట్ల రద్దుపై బిజెపి ప్రభుత్వం ఇదే విధంగా తొందరపాటు నిర్ణయం తీసుకుందని, దాని వల్ల ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడ్డారో తెలుసన్నారు. ప్రపంచంలో 194 దేశాలున్నాయనీ, కేవలం10 దేశాల్లోనే జమిలి ఎన్నికలు నడుస్తున్నాయని చెప్పారు. లోక్‌సభ పదవీ కాలాన్ని నిర్ణయించే ఆర్టికల్ 83, అసెంబ్లీ పదవీ కాలాన్ని నిర్ణయించే ఆర్టికల్ 172లో మూడేసి సెక్షన్లను ప్రధానంగా సవరించాల్సి ఉందని ఆయన పేర్కొన్నారు.

## సమసమాజ స్థాపనకు మహిళలు ఉద్యమించాలి

- ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు అరుణ జ్యోతి

కార్యక్రమంలో మాట్లాడుతున్న అరుణ జ్యోతి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

సమసమాజ స్థాపనకు మహిళలు ఉద్యమించాలని ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు అరుణ జ్యోతి పిలుపునిచ్చారు. ఆదిమ సమాజం నుంచి పెట్టుబడిదారీ సమాజం వరకు సామాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమైనదని తెలిపారు. గురువారం జయశంకర్-భూపాలపల్లి జిల్లా కారల్‌మార్క్స్‌కాలనీ శ్రామిక భవనంలో ఐద్వా జిల్లా అధ్యక్షులు వంగాల లక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన ఐద్వా జిల్లా రాజకీయ శిక్షణా తరగతుల్లో ఆమె పాల్గొన్నారు. ముందుగా ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి, ఐద్వా మహబూబ్‌నగర్ సీనియర్ నాయకులు లక్ష్మిదేవమ్మ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం ఆరుణజ్యోతి మాట్లాడుతూ... ఆకలి సూచిలో భారతదేశం 111వ స్థానంలో ఉందన్నారు. ప్రభుత్వ రికార్డుల ప్రకారం నూటికి 56 శాతం మంది మహిళలు రక్తహీనతకు గురవుతున్నారని తెలిపారు. పోషకాహారం అందక అనేక జబ్బులపాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డాక్టర్లుగా, కలెక్టర్లుగా, ఇంజనీర్లుగా సైంటిస్టులుగా.. ఇలా అనేక రంగాల్లో అభివృద్ధి సాధిస్తున్నా మహిళలపై లైంగిక వేధింపులు నిత్యకృత్యంగా మారడం శోచనీయమని అన్నారు. ప్రధాని మోడీ 'భేటి బచావో భేటి పడావో' లాంటి నినాదాలు తీసుకొచ్చినా, చట్టాలు చేసినా.. లైంగికదాడులు కొనసాగుతూనే ఉన్నాయన్నారు. వీటిని అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయన్నారు. చట్టాలన్నీ ఉన్నవాళ్ల చుట్టాలు గానే మారుతున్నాయని ఆరోపించారు. మరో పక్క మహిళలకు 33శాతం రిజర్వేషన్లను వాయిదాలు వేస్తూ బిజెపి ప్రభుత్వం దాటవేస్తుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం మహిళా బిల్లును అమలు చేయాలని, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో యువత, మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేదంటే మహిళా పోరాటాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి నలిగంటి రత్నమాల, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రీతి, నాయకులు ఉషారాణి, రజిత, సౌందర్య, గీత, పులి శ్రీదేవి, జ్ఞానేశ్వరి, వెంకటమ్మ, రాజీరమ్మ, దబ్బెడ సారక్క, కోమల తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ విక్రయిస్తున్న ముగ్గురు ఇంజనీరింగ్ విద్యార్థుల అరెస్ట్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

చదువును వదిలేసి.. డ్రగ్స్ సేవించడంతోపాటు డబ్బుల కోసం ఇతరులకు అమ్ముతున్న ముగ్గురు విద్యార్థులను హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఎక్సైజ్ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. జూబ్లీహిల్స్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ వాసుదేవరావు తెలిపిన వివరాల ప్రకారం.. ఆరేటి చరణ్ తేజ్ చెన్నయ్‌లోని ఎస్ఆర్ఎం కాలేజీలో బీటెక్ నాలుగో సంవత్సరం, కౌశిక్ మియాపూర్‌లో బీఫార్మసీ చదువుతున్నాడు. సయ్యద్ అట్నాన్ సర్ఫరాజ్ మియాపూర్‌లోని ఇక్ఫాయ్ యూనివర్సిటీలో బీటెక్ సెకండియర్ చదువుతున్నాడు. వీరు ముగ్గురూ స్నేహితులు. డ్రగ్స్‌కు అలవాటు పడిన వారు.. చెన్నయ్ నుంచి వాటిని హైదరాబాద్‌కు తీసుకొచ్చి కావలసిన వారికి సరఫరా చేసేవారు. విశ్వసనీయ సమాచారం అందుకున్న జూబ్లీహిల్స్ ఎక్సైజ్ పోలీస్ అధికారులు ముగ్గురిపై నిఘా పెట్టారు. ఈ క్రమంలో గురువారం తెల్లవారుజామున జూబ్లీహిల్స్‌లోని మాదాపూర్ రోడ్ నెంబర్ 37లో దస్పల్లా హొటల్ వద్ద వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వారి నుంచి రూ.70 వేల విలువ గల 30 ఎల్ఎస్‌డీ బ్లాడ్స్ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు.

## బస్‌భవన్‌లో ఉద్యోగుల డిమాండ్స్ డే

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

డిమాండ్స్ సాధన కోసం హైదరాబాద్ లోని బస్‌భవన్‌లో గురువారం ఉద్యోగులు డిమాండ్స్ డేను పాటించారు. సెప్టెంబర్ 12 ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం నిర్ణయం మేరకు డిమాండ్స్‌తో కూడిన బ్యాడ్జెస్‌ను ధరించి విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్‌డబ్ల్యుఎఫ్ ప్రధాన కార్యదర్శి వివిఎస్ రావు, రాష్ట్ర కార్యదర్శి భిక్షపతి గౌడ్, ఎంఎన్ రావు తదితరులు బ్యాడ్జెస్‌ను పెట్టి సమస్యలను కార్మికులకు వివరించారు. ఆర్‌టిసికి రావాల్సిన నెలకు 430 కోట్లు రియంబర్స్ చేయాలనీ, పల్లె వెలుగు ఎక్స్‌ప్రెస్ సర్వీస్‌లు రూట్ సర్వే చేసి రన్నింగ్ టైం ఇవ్వాలని, అన్ని ఖాళీలు రెగ్యులర్ ప్రాతిపదిక నియామకాలు చేయాలని, టిమ్స్‌లో అవసరమైన మార్పులు చేయాలని, మహాలక్ష్మి నేపథ్యంలో అయిన కేసులను సానుభూతితో ఎత్తివేయాలని, కార్మికోద్యమంపై ఆంక్షలు ఎత్తివేసి ఎన్నికలు జరపాలరని, సిసిఎస్ డెలిగేట్స్ కోసం ఎన్నికలు జరపడానికి అనుమతించాలని వారు డిమాండ్ చేశారు.

## 23న భవన నిర్మాణ కార్మికుల చలో హైదరాబాద్

- వెల్ఫేర్ బోర్డు స్కీంలను ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వొద్దు
- ప్రభుత్వమే సంక్షేమ పథకాలు అందించాలి : జెఎసి నేతలు

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు రక్షణతోపాటు తమ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 23న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు భవన నిర్మాణ కార్మిక సంఘాల ఐక్య వేదిక (జెఎసి) ప్రకటించింది. రాష్ట్రంలో వ్యవసాయ రంగం తర్వాత ఎక్కువ సంఖ్య కలిగిన భవన నిర్మాణ రంగం కార్మికుల సంక్షేమం పట్ల సర్కార్‌కు చిత్త శుద్ధి లేదని ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ గౌరవాధ్యక్షులు వంగూరు రాములు అధ్యక్షతన విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్నాకరం కోటంరాజు మాట్లాడుతూ తెలంగాణ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు అమలు చేస్తున్న ప్రమాద మరణం, సహజ మరణం, శాశ్వత అంగవైకల్యం, పాక్షిక అంగవైకల్యం సంక్షేమ పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు టెండర్ల ద్వారా అప్పగించే కార్యక్రమానికి ప్రభుత్వం పూనుకుంటుందని చెప్పారు. ఈ నిర్ణయం అమలు ద్వారా కార్మికులకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. క్రమంగా కార్మికుల సంక్షేమాన్ని ప్రయివేట్ శక్తులకు దారాదత్తం చేసే కుట్రకు ప్రభుత్వం పాల్పడుతోందని విమర్శించారు. కార్మికుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వం లక్ష్యమని నమ్మబలికి.. ఇప్పుడు తన బాధ్యతల నుండి తప్పుకోవాలని చూస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. భవన నిర్మాణ కార్మికుల ప్రయోజనాలకు అనుగుణంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోకపోతే ఈ నెల 23న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామనీ, సంక్షేమ భవనం ముందు ధర్నా చేస్తామని చెప్పారు. వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీని నియమించి నిధులను దారి మళ్ళించకుండా కార్మికుల సంక్షేమం కోసమే ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వకుండా ప్రభుత్వమే కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలని సూచించారు. తెలంగాణ ప్రగతిశీల, ఇతర నిర్మాణ కార్మిక సంఘం (ఐఎఫ్‌టియు) రాష్ట్ర అధ్యక్షులు ఎం హన్మేష్, హన్మేష్ మాట్లాడుతూ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నుండి అమలు చేస్తున్న ప్రమాద బీమాను తగ్గించటమేంటని ప్రశ్నించారు. మోడీ సర్కార్ తీసుకొచ్చిన నాలుగు లేబర్‌కోడ్లలో భాగమే ఈ చర్య అని తెలిపారు. భవన నిర్మాణ రాష్ట్ర కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామెల్ల ఐలన్న మాట్లాడుతూ రాష్ట్రంలో 25 లక్షల మంది భవన నిర్మాణ, ఇతర నిర్మాణ కార్మికులు ఉన్నారని చెప్పారు. అయితే 15.9 లక్షల మంది మాత్రమే బోర్డులో రెన్యూవల్ చేసుకున్నట్టు చూపారన్నారు. మరి మిగతా వారి సంగతేంటని ప్రశ్నించారు. తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు అనురాధ మాట్లాడుతూ భవన నిర్మాణ రంగానికి ఎలాంటి సంబంధం లేని గిగ్ వర్కర్స్‌నూ బోర్డులో మెర్జ్ చేస్తున్నట్లు టెండర్ నోటీసులో ప్రకటించారని, వారికి ప్రీమియం ఎక్కడ నుంచి చెల్లిస్తారో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. స్ఫూర్తి భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు కుమార్, తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం అధ్యక్షులు చిన్నారావు మాట్లాడుతూ ప్రభుత్వ నిర్ణయం వల్ల వెల్ఫేర్ బోర్డు నిధులను బిల్డింగ్ కార్మికులకు అందకుండా చేసి కాకులను కొట్టి గద్దలకు వేసిన చందంగా ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నారావు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల కడుపు కొట్టి పెద్ద పెద్ద ఇన్సూరెన్స్ కంపెనీలకు దోచిపెట్టటం కోసమే ప్రభుత్వం టెండర్లకు పిలుస్తోందని చెప్పారు. పాల్గొన్నారు.

## స్వేచ్ఛ పట్ల విశ్వాసం కల్పించిన సాయుధ రైతాంగ పోరాటం

- ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

యువతలో స్వేచ్ఛ, స్వాతంత్ర్యాల పట్ల ప్రగాఢ విశ్వాసం, పోరాట పటిమ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట ఫలితంగా నేటికి కొనసాగుతున్నాయని ఎమ్మెల్సీ నర్సిరెడ్డి తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా సుందరయ్య విజ్ఞాన కేంద్రం, సిపిఎం హైదరాబాద్ సిటీ సెంట్రల్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి పోరాట ఘట్టాలతో ఫోటో ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేసిన సుందరయ్య విజ్ఞాన కేంద్రం, సిపిఎం హైదరాబాద్ సీటీ సెంట్రల్ కమిటీలను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటికి సాయుధ పోరాట ఫలితాల ఆధారంగానే ప్రజలు కొంత మేరకైనా స్వేచ్ఛా వాయువులు పీల్చుకోగలుగుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో 70 శాతం ప్రజానీకానికి ఎంతో కొంత భూములుండటం, ప్రభుత్వాలు సైతం భూపంపిణీకి ముందుకొచ్చి భూమిపై హక్కులివ్వడం ఆ పోరాట ఫలితమేనని చెప్పారు. ఫోటో ఎగ్జిబిషన్ నేటి యువతరానికి ఆనాటి పోరాట రూపాలను, వెట్టి పద్ధతులను అర్థం చేసుకునేందుకు దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వికె మేనేజింగ్ ట్రస్టీ కార్యదర్శి ఎస్ వినయకుమార్, సిపిఎం సీనియర్ నాయకులు జి రఘుపాల్, జిల్లా కార్యదర్శి ఎం శ్రీనివాస్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దశరథ్, ఎం మహేందర్, నగర కమిటీ సభ్యులు ఆర్ వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.